# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 14 జూన్ 2025




# మోసాలకు పాల్పడుతున్న దొంగ బాబా ముఠా అరెస్ట్

- స్వామి వేషంలో మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్
- రూ. 15.30 లక్షల నగదు, బంగారం, 3 కార్లు, 7 సెల్ ఫోన్లు స్వాధీనం



**కరీంనగర్, జూన్ 13(నినాదం న్యూస్) :** అమాయక ప్రజలను స్వామి వేషంలో పూజలు చేస్తామంటూ నమ్మించి, లేనిపోని పూజల పేరుతో డబ్బు దోచుకుని, బెదిరింపులకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠాను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి రూ. 15 లక్షల 30 వేల నగదు, 7 తులాల బంగారం, మూడు కార్లు ఒక క్రెటా, ఒక బాలెనో, కార్ 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.గత పదిహేను రోజుల క్రితం కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన గజ్జి ప్రవీణ్ ఆర్టీసీ వేములవాడ డిపోలో డ్రైవర్గా పనిచేస్తూ, ఒక ప్రమాదంలో ఎడమ కాలు విరిగింది. అతని తల్లి కూడా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని, పది రోజుల క్రితం స్వామి వేషంలో ఉన్న ఒక వ్యక్తి గజ్జి ప్రవీణ్ కు పరిచయ మయ్యాడు.అతను ప్రవీణ్ ఇంట్లో ఏమీ బాగోలేదని, ఇంటి పక్కనే క్వింటాల్ వరకు బంగారు కడ్డీ ఉందని, దానిని బయటకు తీసి పూజలు చేస్తే కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, లేకపోతే అతని తండ్రి నెల రోజులలోపు చనిపోతాడని నమ్మ బలికాడు. అందుకు పూజలు చేయాలని, కావాల్సిన పూజా సామాగ్రి కొనుగోలు చేయాలని మాయమాటలు చెప్పి, విడతలవారీగా రూ.15 లక్షల 30 వేల నగదు గజ్జి ప్రవీణ్ వద్ద పూజల పేరుతో, పూజా సామాగ్రి పేరుతో వసూలు చేశాడు.డబ్బులు తీసుకున్న తర్వాత, నిందితులు కొంత పూజా సామాగ్రి కొనుగోలు చేసి, ఇంటి పక్కనే ఒక గొయ్యి తవ్వి, కుంకుమ, పసుపు చల్లి, అందులో నుంచి ఒక డబ్బా,బంగారం అని నమ్మబలికి ఇచ్చి, అందులో కిలో బంగారం ఉంటుందని చెప్పి ప్రవీణ్ ఇంటిలోని దేవుడి గదిలో పెట్టించారు. ఇంకా డబ్బులు కావాలని టెదిరింపులకు పాల్పడుతూ, "లేకపోతే మీ నాన్నను ఇక్కడే చంపి పాతిపెడతాం అని హెచ్చరించారు. వారి బెదిరింపులకు భయపడిన ప్రవీణ్, చుట్టుపక్కల వారి వద్ద నుండి మరికొంత డబ్బు తీసుకొని వారికి ఇవ్వడం జరిగింది.ఈ క్రమం లో ఈరోజు మధ్యాహ్నం చింతకుంట ఎక్స్ రోడ్ వద్ద కరీంనగర్ రూరల్ సీ నిరంజన్ రెడ్డి బృందం వాహన తనిఖీ చేస్తుండగా, ఒక క్రెటా కారు, ఒక బాలెనో, ఒక తార్ మొత్త మూడు కార్లలో వేగంగా వస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా, వా పైన చేసిన తమ నేరాన్ని ఒప్పుకున్నారు.పై వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ మాట్లాడుతూ, పూజలు చేస్తా అంటూ వేషాలు వేసుకుని తిరిగే నకిలీ స్వాముల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మూఢనమ్మకాలను విడనాడాలని సూచించారు.కేసును చేధించిన కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి, కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి, కరీంనగర్ రూరల్ ఎస్సై లక్ష్మారెడ్డి బృందాన్ని కరీంనగర్ కమిషనర్ గౌష్ ఆలాం, కరీంనగర్ రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ ప్రత్యేకంగా అభినందించారు.

# నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల వ్యాపారం


- బుక్స్‌లు, బ్యాగులు, యూనిఫాంలో అక్రమ విక్రయాలను అరికట్టండి
- పిడిఎస్‌యు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి
- చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్




**చేవెళ్ల, జూన్13 (నినాదం న్యూస్):** నిబంధనలకు విరుద్ధంగా బుక్స్ బ్యాగులు యూనిఫాంలు విక్రయించే విద్యా సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కె రాజేష్ పేర్కొన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల బుక్స్, బ్యాగులు ,యూనిఫాం అక్రమ విక్రయాలను, విద్యా వ్యాపారని అరికట్టాలని దానితోపాటు ఎటువంటి ట్రేడింగ్ లైసెన్స్ లేకుండా సెట్టర్లో పెడుతూ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు నోటు పుస్తకాలు ,పుస్తకాలు అమ్మిస్తున్న ప్రైవేటు స్కూల్ యజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని షాప్స్ ను వెంటనే సీజ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు ) ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ రావు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కే రాజేష్ మాట్లాడుతూ చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేట్ విద్యా సంస్థలు ట్రేడింగ్ లైసెన్స్ లేకుండా ,ఒరిజినల్ బిల్స్ ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంతో బుక్స్, యూనిఫామ్ షూస్, బ్యాగ్స్, స్టేషనరీ సామాన్లని... బయట సెటర్లో పెట్టి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని, తెలిపారు. వాటిని వెంటనే సీజ్ చేసి వాటికి సంబంధించిన పాఠశాలల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని సూచించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు న్యాలట అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ ఉన్నారు.

# వర్షాకాలం ప్రజారోగ్యం జాగ్రత్తలు

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమన్వయ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారుల సూచనలు




**మేడ్చల్ మల్కాజిగిరి,జూన్13,(నినాదం న్యూస్):** ఇండియన్ మెటీరాలజికల్ డిపార్ట్మెంట్ (ఐఎండి) విడుదల చేసిన వాతావరణ సూచ నల ప్రకారం, రాబోయే రోజుల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు పడే అవకాశముంది. వర్షాకా లంలో సాధారణంగా మలేరియా, డెంగ్యూ, చికున్‌గునియా, జాండిస్, గ్యాస్ట్రోఎంటరైటిస్, టైఫాయిడ్ శ్వాస సంబంధిత సంక్రమణ వ్యాధుల ప్రభావం పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరో గ్యాధికారి డాక్టర్ సి. ఉమా గౌరి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహిం చబడింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యాధికారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో సీజనల్, వెక్టర్-బోర్న్ వ్యాధులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ప్రజల ఆరో గ్యాన్ని కాపాడటంలో ఇది కీలక దశ. ప్రతి విభాగం సమన్వయంతో పని చేస్తేనే సమర్థవంతమైన నివారణ సాధ్యం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శుభ్రత, డ్రైనేజ్, తాగునీటి సరఫరా, ఆరోగ్య విభాగం శ్రద్ధ వహించాల్సిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి అని కోరారు. ప్రతి శాఖ సకాలంలో కార్యాచరణ చేపడితే ప్రజల ప్రాణాలు రక్షించగలగుతాం అని తెలిపారు , అంతేకాక, ప్రతి శాఖా అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రామ్ అధికారిణి డాక్టర్ శ్రీదేవి వర్షాకాల వ్యాధుల నివారణకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశం 1వ అంతస్తు కాన్ఫరెన్స్ హాల్‌లో సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో, అన్ని లైన్ విభాగాల సమన్వయంతో జరిగింది.ఈ సమావేశంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కీసర మరియు మల్కాజ్గిరి డివిజన్ డాక్టర్ శోభ, డా సత్యవతి, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా చంద్రకళ, సత్యవతి, గీత కౌశిక్ , వినోద్ జిల్లా పంచాయతీ అధికారి, సూపరింటెండింగ్ ఇంజనీర్ - గ్రామీణ జల సరఫరా శాఖ, ప్రాజెక్ట్ డైరెక్టర్ - ఇసిడిసి డిప్యూటీ డైరెక్టర్ (సామాజిక, గిరిజన బీసీ సంక్షేమ శాఖలు), ప్రాజెక్ట్ డైరెక్టర్ అన్ని మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ అవగాహన కార్యక్రమం

**- జనవిజ్ఞాన వేదిక సిఆర్ వై సంయుక్త కమిటీ**

**జవహర్ నగర్, జూన్13 (నినాదం న్యూస్) :** ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జనవిజ్ఞాన వేదిక సమతా హైదరాబాద్, మేడ్చల్ జిల్లా కమిటీ, సీఆర్వై సంయుక్తంగా జవహర్‌నగర్‌లో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీపీసీర్ సభ్యురాలు గోగుల సరిత మాట్లాడుతూ పిల్లలను పనిలో పెట్టడం వారి హక్కుల హరణ అని, చదువు, ఆట, ఆరోగ్యమే బాల్యానికి అవసరమన్నారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ ఎస్హెచ్ఓ సైదయ్య మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నేరమని, బాల కార్మికులను పనులోకి తీసుకుంటే పోలీసులు చర్యలు తీసుకుంటారని చెప్పారు. సమతా ఉప కన్వీనర్ డా. రజినీ బాల్యాన్ని ఎవరూ హరించకూడదని సూచించారు. సీఆర్వై ప్రతినిధి హీమ బిందు మాట్లాడుతూ తమ అధ్యయనంలో తెలంగాణలో 66 మంది చిన్నారులు ఇంకా పనిలో ఉన్నట్టు గుర్తించామన్నారు. జనవిజ్ఞాన వేదిక నాయకులు మాట్లాడుతూ.చట్టాల అమలులో లోపం, పేదరికం, అవగాహన లేకపోవడమే బాల కార్మికతకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోస్టర్ ప్రదర్శనలు, చిన్నారుల ప్రదర్శనలు, తల్లిదండ్రులకు అవగాహన సమావేశాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణ,



రాష్ట్ర నాయకులు రాజా, ఆనంద్ కుమార్, ఎం.శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దొంగల ముఠా గుట్టు రట్టు చేసిన పోలీస్‌లు

- ఐదుగురిపై కేసు, ఇద్దరు అరెస్ట్,
- రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ టీంను అభింధించిన కమిషనర్
- పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్




**కరీంనగర్, జూన్13(నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా, గంగాధర మండలం వెంకటయ్యపల్లి గ్రామంలో జూన్ 8న సాయంత్రం 5 గంటల మధ్య దొంగతనం జరిగిందని పోలీస్ కమీషనర్ గౌస్ అలామ్ అన్నారు. కమీషనరేట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కమీషనర్ మాట్లాడుతూ, ఈ ఘటనపై ఉప్పుగండ్ల గంగారెడ్డి వెంకటయ్యపల్లి గ్రామం అతను ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు దారుడు తెలిపిన వివరాల ప్రకారం, జూన్ 8న మధ్యాహ్నం మంచినీరు తెచ్చుకోవడానికి ఇంటి యజమాని ఇంట్లో నుండి బయలుదేరి, తిరిగి ఇంటికి సాయంత్రం. వచ్చారు. ఇంట్లోకి వెళ్లి చూడగా, ఇంట్లో ప్రవేశించిన గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తలుపు గడియలను పగలగొట్టి, లోపలికి ప్రవేశించి, ఇంట్లోని వస్తువులను చిందరవందర చేశారని, దొంగలు మొత్తం రెండు అల్మారాల పగలగొట్టి వాటి నుండి రూ. 3లక్షల 75వేల విలువైన 33 తులాల బంగారు ఆభరణాలు, 12వేల ఐదు వందల విలువైన వెండి, 25,000- నగదుతో ఉడాయించారని బాధితుడు పేర్కొన్నాడు. మొదటగా హాల్‌లో ఉన్న మొదటి అల్మారాను పగలగొట్టి, అందులో నుండి 33 తులాల బంగారం ఆభరణాలు దొంగిలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. దొంగలను పట్టుకోవడానికి, దొంగిలించన సొత్తును స్వాధీనం చేసుకోవడానికి,కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసుకొని క్లూస్ టీం , డాగ్ స్క్వాడ్ , సీసీఎస్ పోలీసులతో పాటు, గంగధార పోలీసులు అన్ని చర్యలు చేపట్టారాని తెలిపారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు నిందితులను గుర్తించారు . ఐదుగురిపై కేసు నమోదు చేశారు. వారిలో ముగ్గురు ప్రత్యక్షంగా దొంగతనానికి పాల్పడగా ఇద్దరు దొంగిలించిన సొత్తులో కొంత బంగారాన్ని తక్కువ ధరకు కొన్నట్లుగా గుర్తించి వారిపై కూడా కేసు నమోదు చేశామని తెలిపారు. అయితే ఐదుగురు నిందితుల్లో ఇద్దరిని పట్టుకోగా ఇంకా ముగ్గురు పరారీలో ఉన్నారన్నారు. శుక్రవారం రోజున తన వద్ద ఉన్న బంగారు ఆభరణాల్లో కొన్నింటిని కొమ్ము నవీన్ తన స్నేహితుడికి అమ్మినట్లు, నవీన్‌ను కరీంనగర్‌లోని బస్ స్టాండ్ వద్ద దించి, మిగిలిన బంగారం అమ్మడానికి జగిత్యాలకు వెళుతుండగా గంగాధర క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీల్లో పోలీసులు పట్టుకున్నారు. హేమంత్ ను అతని ద్వారా కరీంనగర్ లో కొమ్ము నవీన్ ను అరెస్ట్ చేశామని పోలీసులు వెల్లడించారు. దొంగతనానికి పాల్పడినన నేరస్థులను గుర్తించి, పట్టుకొని వారినుండి పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలను స్వాధీనం చేయటం లో కృషి చేసిన రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ , చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ , క్లూస్ టీం ఇన్స్పెక్టర్ రాజు, గంగాధర ఎస్సై వంశీకృష్ణ, సీసీఎస్ ఎస్సై నాగరాజు వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సురేంద్రపాల్ , కానిస్టేబుళ్లు రవీందర్, అవినాష్ , సాయి మరియు సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్ కానిస్టేబుల్ ప్రదీప్ లను పోలీసు కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

## భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**నాచారం, జూన్13 (నినాదం న్యూస్ ) :** నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ నుండి ఇందిరానగర్ వైపుకు వెళ్లే దారిలో ఆర్ఎస్ తిరుమల టవర్స్ నుండి శాంతి గార్డెన్స్ వరకు వివిధ కారణాలవల్ల భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టలేదు. పది లక్షల రూపాయల వ్యయంతో కొత్తగా భూగర్భ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టడం జరిగింది. జరుగుతున్న పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. తొందరలోనే సిమెంటు రోడ్డు కూడా వేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఏఈ వినీత్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, రఫీక్, రహీం, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూనివర్సిటీ బ్యాక్ లాగ్ విద్యార్థులకు

# మరొక అపూర్వ అవకాశం



**మహేశ్వరం, జూన్ 13 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 1987 నుండి 2012 మధ్యకాలంలో యూజీ ( డిగ్రీ) కోర్సులలో చేరి పలు కారణాలవల్ల మధ్యలో ఆగిపోయిన అప్పటి విద్యార్థులకు తిరిగి ఆ కోర్స్ లను పూర్తి చేసుకునే అవకాశాన్ని విశ్వవిద్యాలయ అధికారులు కల్పించారని ప్రభుత్వ సిటీ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. శంకర్ కుమార్ గురువారం తెలిపారు . జూబ్లీహిల్స్ లోని యూనివర్సిటీ కేంద్ర కార్యాలయం కు వెళ్లి రీ అడ్మిషన్ ను పొంది బ్యాక్ లాక్ పరీక్షలకు ఫీజు చెల్లించి హాజరు కావచ్చని ఆయన చెప్పారు. రాబోయే 2025 డిసెంబర్ లోపు రెండు అవకాశాలలో రీ అడ్మిషన్ పొందిన విద్యార్థులు డిగ్రీ పరీక్షలకు హాజరై కోర్సును పూర్తి చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు. అదే విధంగా 2013,2014,2015, 2016. బ్యాచుల బ్యాక్ లాగ్ అభ్యర్థులు రీ అడ్మిషన్ పొంది థియరీ, ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కావచ్చని ఆయన చెప్పారు. ఈనెల 20 వరకు ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా రీ అడ్మిషన్ పొందవచ్చని, 500 రూపాయల ఆలస్య రుసుముతో ఈనెల 26 వరకు మరొక అవకాశం లభిస్తుందని తెలిపారు. 30 జూలై నుండి ఆగస్టు 11 వరకు నిర్ణయింపబడిన తేదీలలో ప్రథమ, ద్వితీయ,తృతీయ సంవత్సర పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. బ్యాక్ లాగ్ సబ్జెక్టులు కలిగిన అభ్యర్థులు రీ అడ్మిషన్ ను పొంది ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, గవర్నమెంట్ సిటీ కాలేజ్, పాత 1,2,3 సంవత్సరాల వారి కోసం సంవత్సరాల వారీగా పరీక్షలు చివరి తేదీ 20-06-2025 .టి.శ్రీధర్ 9000022997, 7382929622 ఈ నెంబర్ కు సంప్రదించగలరు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం బాధితుల ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించిన జగదీష్ గౌడ్




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి.జగదీష్ గౌడ్ శుక్రవారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయింది. ఈ ప్రమాదంలో 241 మందితో పాటు లోహవిహంగం ఢీకొట్టిన మెడికల్ కాలేజీ హాస్టల్‌లోని 20 మందికిపైగా వైద్య విద్యార్థులు దుర్మరణం చెందడం అదృష్టకరమని అన్నారు. ఈ విషాదకర ఘటనపై ఆయన సానుభూతి తెలియజేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం సాయంత్రం 7 గంటలకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారిని గుర్తుచేస్కుంటూ మౌనం పాటించి, కోవొత్తులతో నివాళులు అర్పిద్దామని, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ.. బాధిత కుటుంబాలకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిద్దామని అన్నారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, పౌరులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించాలని జగదీష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## కగార్ పేరుతో కాల్చివేతలు చేయడం చట్టవిరుద్ధం కాదా?

- జవహర్ నగర్ కార్పొరేషన్ లో క్రాంతి కళాబృందం ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం
- తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ గద్దర్ వెన్నెల



**జవహర్ నగర్, జూన్ 13 (నినాదం న్యూస్):** మానషులున్నంత వరకూ మవోయిజాన్ని ఎవ్వరూ చంప లేరని. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో తేదిలను ప్రకటించి మవోయిస్టులపై మరణ హెరీమం సృష్టించడం దుర్మార్గమని మవోయిస్టులు భారత పౌరులు కారా? అంటూ ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వాని తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ గద్దర్ వెన్నెల నిలదీశారు. జవహర్ నగర్ కార్పొరేషన్లో క్రాంతి కళా బృందం ఆధ్వర్యంలో శుక్రవారం ఆదివాసీల హననం ఆపండి. శాంతి చర్చలు జరపండి అంటూ అఖిలపక్ష నాయకుల సమక్షంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ గద్దర్ వెన్నెల హాజరై మాట్లాడుతూ సమాజంలోని కన్నీళ్ళను కష్టాలను అసమానతలను, మతాలమధ్య వైరుమ్యాలను బీజేపీ ప్రభుత్వం తొలగించేదిపోయి మవోయిస్టులను చంపుతామంటూ ప్రకటనలు చూస్తూ చంపడం రాజ్యాంగంలో ఎక్కడైనా ఉందా అంటూ ప్రశ్నించారు. నక్సలైట్లు దళారీలు. దొంగలు. రేపిస్టులు కాదని, సామాన్య పౌరులేనని వారిపై నరేంద్రమోదీ. అమితాలూ పారా మిలటరీ బలగాలను మోపుతూ చంపుతుండటం సరికాదని ఆపరేషన్ కగార్ ను వెంటనే విరమించుకోవాల డిమాండ్ చేశారు. రాజ్యంగా బద్ధంగా సుప్రీంకోర్టులో సుమోటోగా కేసు నమోదు చేయాలని లక్ష వినతిపత్రాలు రాయాలని విజ్ఞప్తి చేశారు. అటవీ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్ సంస్థలను అప్పజెప్పేందుకే మవోయిస్టులపై హత్యాకాండాలు చేస్తున్నారని స్పష్టం చేశారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**వెల్గటూర్,జూన్13(నినాదం న్యూస్):** స్థంభం పల్లి, పైడిపల్లి గ్రామాల పరిధిలోని 33/11 కేవి సబ్ స్టేషన్ లలో మరమ్మత్తుల దృష్ట్యా ఆయా గ్రామాల పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలగనున్నట్టు ఏఇ శ్రీనివాస్ తెలిపారు.టవర్ పనుల మరమ్మత్తుల దృష్ట్యా పైడి పల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఆయా సమయంలో విద్యుత్ కోత ఉంటుందన్నారు.వినియోగ దారులు సహకరించాలని కోరారు.సబ్ స్టేషన్ మరమ్మత్తుల అనంతరం యధావిధిగా విద్యుత్ సరఫరా అందిస్తామని తెలిపారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 14.6.2025



# డీలా పడ్డ డిగ్రీ!




## సీట్లు లభించని స్థితి నుంచి ఖాళీ సీట్ల దుస్థితికి

- వృత్తివిద్యా కోర్సుల క్రేజ్‌తో సరితూగలేక సతమతం
- ఆదరణ కరువై సంప్రదాయ డిగ్రీ కోర్సులు వెలవెల
- ప్రైవేటు విభాగంలో ఏకంగా మూతబడుతున్న వైనం
- అడ్మిషన్లలోనూ ఆ కాలేజీల్లో కనిపించని ఉత్సాహం
- రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో నిర్వహణ భారం




**కోదాడ(నినాదం):** నాడు ఓ వెలుగు వెలిగిన సంప్రదాయ డిగ్రీ కోర్సులు.. నేడు ఆదరణ లేక వెలవెలబోతున్నాయి. ఒకప్పుడు అడ్మిషన్ల కోసం పోటీపడి ప్రచారం చేసిన కళాశాలలు.. ప్రస్తుతం చడీచప్పుడు లేకుండా పోయాయి. కొన్నేళ్ల క్రితం వరకూ.. డిగ్రీ ప్రవేశాల కోసం 'దోస్త్' నోటిఫికేషన్ వచ్చిందంటే ఏ కళాశాల ఎంపిక చేసుకోవాలోననుకుంటూ విద్యార్థులు ఆరా తీసేవారు. కానీ.. ఇప్పుడు ఆ పరిస్థితి కనుమరుగైంది. అసలు నోటిఫికేషన్ వచ్చిందనే ఆలోచనలోనే విద్యార్థులు లేకుండా పోయారంటే అతిశయోక్తి కాదు.డిగ్రీ కాలేజీలలో నిర్వహిస్తున్న కోర్సులలో చేరేందుకు విద్యార్థులు అంతగా ఆసక్తి చూపించడం లేదు సాంకేతిక ఉపాధి కోర్సులలో చేరుతుండడంతో డిగ్రీ కళాశాలలో మనుగడ ప్రశ్నార్థకంగా తయారవుతుంది ఒక్కొక్క విద్యాసంవత్సరాలను పరిశీలిస్తూ పోతే ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతూ వస్తుంది. దీంతో డిగ్రీ కాలేజీలో మూత వేసిన సంఘటనలు కూడా నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో నెలకొన్నాయి.

**యూనివర్సిటీ పరిధిలో 61 డిగ్రీ కళాశాలలు...**

ఇంతకుముందు 100 వరకు డిగ్రీ కాలేజీలు ఉండగా ప్రస్తుతం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 61 డిగ్రీ కళాశాల మాత్రమే ఉన్నాయి. ప్రతి విద్యా సంవత్సరం విద్యార్థులు లేక డిగ్రీ కళాశాలలో నిర్వహించలేక మూతవేస్తున్నారు. సహజంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు డిగ్రీ కోర్సులో చేరాలి కానీ ఇంజనీరింగ్ మెడిసిన్ ఫార్మసీ కోర్సులలో చేరుతూ భవిష్యత్తులో చక్కదిద్దు కుంటున్నారు. దీంతో డిగ్రీ కాలేజీలలో నిర్వహిస్తున్న బీఎస్సీ, ఎంపీసీ, బి జెడ్ సి, బి ఏ కోర్సులైన ఈపీపీ, హెచ్ఈపి, బీకాం తదితరులు కోర్సులలో చేరడానికి విద్యా ర్థులు ఆసక్తి చూపించడం లేదు ఈ క్రమంలో మూత వేయడం తప్ప మరో మార్గం కనిపించిన పరిస్థితి నెలకొంది...

**మూడు ఏళ్లుగా ఆశించిన స్థాయిలో ప్రవేశాలు లేవు...**

గత మూడు సంవత్సరాలుగా డిగ్రీ కళాశాలలో ఆశించిన స్థాయిలో ప్రవేశాలు లేక యజమాన్యాలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు .ఈ విద్యా సంవత్సరం పై ఆశలు పెట్టుకున్నప్పటికీ పరిస్థితిలో అంతగా ఆశాజనకంగా కనపడటం లేదు. కొత్త కోర్సులను ప్రవేశపెడితే విద్యార్థులను ఆకర్షించేందుకు చర్యలు తీసుకుంటున్నారు అయినప్పటికీ అడ్మిషన్లు అంతంత మాత్రమే కొనసాగుతూ ఉండటంతో డిగ్రీ కళాశాల యాజమాన్యాలు ఆవేదన చెందుతున్నారు. మే 29న దోస్తు మొదటి విడత జాబితా విడుదల చేశారు ఈ దశలో ప్రభుత్వ ప్రైవేటు కాలేజీలలో కేవలం 9.2% సీట్లు మాత్రమే కేటాయించారు. ప్రభుత్వ కాలేజీలో అడ్మిషన్లు నమోదు కాస్త పరవాలేదు కానీ ప్రైవేటు కళాశాలలో విద్యార్థుల నమోదు అంతంత మాత్రం గానే ఉంటుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పది కాలేజీలో ఒక విద్యార్థి కూడా చేరలేదని సమాచారం ...మరో 21 కాలేజీలలో 10లోపు మాత్రమే విద్యార్థులు చేరారు.. ఇక రెండవ మూడవ విడత కౌన్సిలింగ్ పైన ఆశలు పెట్టుకున్నారు . మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలో 61 డిగ్రీ కళాశాలలో ఉన్నాయి. అందులో 50 ప్రవేట్ 11 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. వాటిలో నిర్వహిస్తున్న కోర్సులలో మొత్తం 24,240 సీట్లు ఉన్నాయి. అయితే మొదటి విడతలో 2,230 సీట్లు మాత్రమే కేటాయించారు... 11 ప్రభుత్వ కాలేజీలో 6360 సీట్లకు గాను 1404 సీట్లు, 50 ప్రైవేట్ కాలేజీలో 17,780 సీట్లకు గాను 826 మాత్రమే కేటాయించారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కువగా నల్లగొండ నాగార్జున ప్రభుత్వ ఆటానమస్ కాలేజీలో 1560 సీట్లకు 668 ,నల్లగొండ ప్రభుత్వ ఆటానామస్ మహిళా డిగ్రీ కళాశాలలో 1260 సీట్లకు 540 కేటాయించారు. మొదటి విడతలో చేసిన కేటాయింపులలో ఎంతమంది విద్యార్థులు చేరారు అనేది తెలియాల్సి ఉంది. 2024 25 విద్యా సంవత్సరంలో కూడా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యాయి. ఈ పరీక్షలు కూడా కొన్నిసార్లు వాయిదా వేస్తూ చివరికి మే నెలలో నిర్వహించారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రైవేట్ యాజమాన్యాలకు ఫీజు రీఎంబర్స్మెంట్ పెద్ద సమస్యగా మారింది.

**ప్రచారం వైపు కన్నెత్తి చూడనీ కళాశాలలు...**

డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులను చేర్చుకునేందుకు ప్రైవేట్ కళాశాలలు మొన్నటి వరకూ పోటీ పడేవి. ఏకంగా విద్యార్థులకు తాయిలాలు కూడా అందించేవి. కానీ.. ప్రస్తుతం జిల్లాలోని ఏ ప్రైవేట్ కళాశాల కూడా ప్రచారం వైపు కన్నెత్తి చూడడం లేదు. తాయిలాల ఊసే ఎత్తడం లేదు. కొన్ని కళాశాలలైతే.. 'ఉన్నాయో లేవో' అనే పరిస్థితి. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన డిగ్రీ కళాశాలలు ఇప్పుడు డిగ్రీ కోర్సులను మూతవేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఒకటి రెండు మినహా మిగిలిన కళాశాలల్లో కూడా విద్యార్థుల సంఖ్య రెండు అంకెల్లో ఉంటోంది. అధ్యాపకుల ఖాళీలు వెక్కిరిస్తున్నాయి. జిల్లాలో ఒకటి, రెండు ప్రభుత్వ కళాశాలల్లో మినహా అత్యధిక కళాశాలల్లో ఎక్కువ శాతం అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వం కూడా అతిథి అధ్యాపకులతోనే నెట్టుకొస్తోంది.డిగ్రీ కళాశాలలో సాంకేతిక ఉపాధి కోర్సులను ప్రవేశపెడితేనే ప్రవేశాల సంఖ్య పెరిగి డిగ్రీ కాలేజ్ లో బలోపేతం అవుతాయని లేనిపక్షంలో వాటి మనుగడ ప్రశ్నార్థకం కాని మిగులుతుందని పలువురు విద్యావేత్తలఅభిప్రాయపడుతున్నారు

---

### మహిళల సంఘాలకు ప్రభుత్వం
## తోడ్పాటు అందిస్తుంది

**వివో, ఒబి లకు శిక్షణ కార్యక్రమం : ఏపీఎం దేవానంద్**



**భీమదేవరపల్లి జూన్ 13 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం భరతమాత మండల సమైక్య పరిధిలోని గ్రామ సంఘాలకు నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యులకు జూన్ 12 నుండి 14 వరకు శిక్షణ కార్యక్రమం మండలంలోని స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటు చేయడం జరిగింది. వీరికి శిక్షణ ఇవ్వడానికి స్టేట్ సీనియర్ సి ఆర్ పి సమ్మక్క, సల్మా లు రావడం జరిగింది. ఈ సందర్భంగా భీమదేవరపల్లి ఏపిఎం దేవానంద్ మాట్లాడుతూ మహిళలను అభివృద్ధి పథంలోకి తీసుకురా వడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక రకాలుగా తోడ్పాటును అందిస్తుందని గ్రామ సంఘాలు అన్ని ఆర్థిక క్రమశిక్షణతో ఉండి వచ్చిన అవకాశాలను వినియోగిం చుకోవాలని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మండల సమైక్యలో వారి విధులు బాధ్యతలు గురించి వివరించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో కొత్త కొండ, గట్ల నర్సింగాపూర్, వంగర క్లస్టర్ లోని వివో ఓబి లతోపాటు, మండల సమైక్య అధ్యక్షురాలు షబానా, కార్యదర్శి రజిత, కోశాధికారి హైమా వతి, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ దేవానంద్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వండి

**జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కోరిన పరమేశ్వర్ రెడ్డి**



**కాప్రా జూన్ 13( నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి జిహెచ్ఎంసి తూర్పు విభాగం జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. శుక్రవారం కార్పొరేటర్లు రజిత పరమేశ్వర్ రెడ్డి, బొంతు శ్రీదేవి, స్వర్ణరాజ్, ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి లతో కలిసి మందముల పరమేశ్వర్ రెడ్డి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసి అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని కోరారు. కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ కూరగాయల మార్కెట్‌లో పైకప్పు మరమ్మత్తు, పెయింటింగ్, అలాగే పలు డివిజన్లలో సిమెంట్ రోడ్లు, భూగర్భ మురుగునీటి కాలువలు, ఇతర అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు ఎంతో అవసరమన్నారు. దీనికి జోనల్ కమిషనర్ స్పందించి నిధుల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తెలిపారు.

---

## ఖమ్మం ఆర్యవైశ్య జిల్లా కార్యాలయ భవనము కొరకు విజ్ఞాపన



**ఖమ్మం,జూన్ 13(నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జిల్లా ఆఫీసు నిర్మాణం కొరకు ప్రభుత్వ పరంగా 2000 గజాల స్థలం కేటాయించవలసిందిగా ఖమ్మం నియోజకవర్గ శాసనసభ సభ్యులు , తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు , గౌరవనీయులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు కు క్యాంప్ ఆఫీస్ లో మెమోరాండం ఇవ్వటం జరిగింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు , తక్షణ మాజీ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు (సూరి) , ప్రధాన కార్యదర్శులు వనమా కిరణ్ కుమార్ , గోళ్ళ రాధాకృష్ణమూర్తి , వనమా విశ్వేశ్వరరావు , నూకల శ్రీనివాసరావు , కన్యకా పరమేశ్వరి దేవ్యాలయం అధ్యక్షులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు , గుమ్మడవెల్లి శ్రీనివాసరావు , పాల్వాయి వెంకటేశ్వరరావు , చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు , పాల్వాయి సీతయ్య , కొప్పరపు బలరాం , పసుమర్తి లక్ష్మణరావు , వసుమర్తి రాంబాబు , చలవాది నగేష్ , దోసపాటి శ్రీనివాసరావు , అనుమోలు శ్రీనివాసరావు , తల్లాడ రమేష్ , కల్వకుంట్ల గోపాల్ రావు , రాయపూడి రవికుమార్ , రాయపూడి జయరాం , వీరవెల్లి రాజేష్ , మృత్యుంజయరావు , బూర్లె పుల్లారావు , విన్నమూరి వెంకట సుబ్బారావు , దోసపాటి చంద్రశేఖర్ , రేగూరి శ్రావణ్ కుమార్ , వెంపటి జగదీష్ , మాడిశెట్టి మదన్మోహన్ , బూర్లె లక్ష్మీనారాయణ , తేలుకుంట ఓంకార్ , మల్లాల యుగేందర్ , కందిబండ వేణుగోపాల్ , కైలాసపు వేణుగోపాల్ , పసుమర్తి శ్రీనివాస్ తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

### జగద్గిరిగుట్ట సాంఘిక సంక్షేమ గురుకుల
## మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు

**నిరుపేద మహిళలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ జూన్ 13 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట( శామీర్ పేట) కాలేజి 2025-26 సంవత్సరానికి గాను ప్రవేశాలకు సంబంధించిన కరపత్రం, గోడ పత్రికను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా విద్య దేశాభివృద్ధికి తోడ్పాటు నందిస్తుందని, మహిళా విద్యతో ఆ కుటుంబమే కాదు, ఆ ప్రాంతం, రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలు సాంఘిక సంక్షేమ హాస్టలలోని ప్రవేశాలను సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ మాట్లాడుతూ మా కళాశాలలో బిఎస్సీ- (బిజెడ్సీ, ఎంజెడ్సీ, ఎం.ఎస్.డి.ఎస్, ఎం.ఎస్.సీ.ఎస్, ఏఐఎంఎల్), బి.కాం (కంప్యూటర్స్, బిఏ) కోర్సులలో సీట్లు కలవని, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు ఈ కోర్సులకు అర్హులు అని పేర్కొన్నారు. ఈనెల 23/06/2025 లోపు అభ్యర్థులు పదవ తరగతి మార్కుల మెమో,



ఇంటర్ మార్కులు మెమో, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్ ( వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల వారు - రెండు లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతాల వారు లక్షా యాభై వేల రూపాయలకు మించకుండా), ఆధార్ కార్డు, ఇంటర్ టీసీ, ఎనిమిది పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కళాశాల శామీర్ పేటలోని సిద్దిపేట్ హైవే ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్ ఎదురుగా కలదు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని, మరింత సమాచారం కోసం 9640373202, 8309042565, 9666762726, 6301211683 నంబర్లను సంప్రదించగలరని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ వైస్ ప్రిన్సి పల్ డాక్టర్ చేతన, అడ్మిషన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ స్రవంతి కలిశారు.

---

### మాచనపల్లి రోడ్డు సమస్యను
## పరిష్కరించిన సిఐకి కృతజ్ఞతలు

- రోడ్డుకు కంచె వేసిన మాజీ సర్పంచ్ భర్త
- పోలీసులను ఆశ్రయించిన మాచనపల్లి గ్రామస్తులు



**జమ్మికుంట, జూన్ 13 (నినాదం న్యూస్)** జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో గ్రామం నుండి ఎడ్లపల్లి కు వెళ్లే రహదారిని మాజీ సర్పంచ్ భర్త రోడ్డుకు అడ్డంగా కంచవేసి గ్రామ ప్రజలకు ఇబ్బంది కలిగించడంతో ఆగ్రహించిన గ్రామస్తులు జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి సీఐని సంప్రదించారు. గ్రామస్తుల సమస్యలు తెలుసుకున్న పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ వెంటనే ఎస్ఐ శేఖర్ రెడ్డి బ్లూ కోర్టు సిబ్బంది ని గ్రామానికి పంపించి గ్రామస్తులతో మాట్లాడి సమస్యను పరిష్కరిం చారు. వివరాల్లోకి వెళితే మండలంలోని మాచర్ల పల్లి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ భర్త తిరుపతిరెడ్డి గ్రామం నుండి ఎడ్ల పల్లెకు వెళ్లే రహదారిని తన స్వార్థం కోసం కంచవేసి గ్రామస్తులను ఇబ్బందులకు గురి చేయగా గ్రామానికి చెందిన మరో మాజీ సర్పంచ్ బండారు తిరుపతి మాజీ ఉపసర్పంచ్ దొంతరవేన రమేష్ యాదవ్ సమస్యను పోలీసుల దృష్టికి తీసుకువెళ్లి గ్రామస్తుల కష్టాలను తెలపగా స్పందించిన పోలీసులు గ్రామానికి చేరుకొని విచారణ చేసి రోడ్డుపై వేసిన కంచెను తొలగించారు. దీనితో గ్రామస్తులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రమేష్ యాదవ్ మాట్లాడుతూ, ఒక ప్రజా ప్రతినిధిగా పనిచేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాల్సిన వ్యక్తి తన స్వార్థ రాజకీయం కోసం గ్రామస్తులను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని తన స్థలంలో మిషన్ భగీరథ ఎయిర్ వాల్ ఉందని నా స్థలంలో ఎందుకు ఉంచారు అని గ్రామంలో నీటి సరఫరా లేకుండా చేయాలనే సంకల్పంతో రాత్రికి రాత్రి ఎయిర్ వాల్ తీసుకెళ్లిన ఘనుడు మాజీ సర్పంచ్ భర్త తిరుపతిరెడ్డి అని అన్నారు. ఇదే విషయంపై ఇరిగేషన్ ఏఈకి ఫిర్యాదు చేయగా తిరిగి యధా స్థానంలో మిషన్ భగీరథ ఎయిర్ వాల్ అమర్చడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలపై పరిష్కరించే నాయకుడని ఎన్నుకుంటే సమస్యలను పరిష్కరించకపోగా మరిన్ని సమస్యలకు కేంద్ర బిందువు అవుతున్నాడని ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్యదర్శి బండా ప్రసాద్ ఎస్సై శేఖర్ రెడ్డి పోలీస్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు



## బీజేపీలో యూత్ కాంగ్రెస్ నాయకుల చేరిక



**మహాముత్తారం, జూన్ 13, (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ యూత్ నాయకులు బీజేపీ పార్టీలో చేరారు. బీజేపీ నాయకులు అయిత అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పూర్ణ చందర్ సారథ్యంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి సమక్షంలో ములుగుపల్లి గ్రామ కాంగ్రెస్ యూత్ నాయకులు పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని మోదీ పరిపాలన దక్షతకు దేశ అభివృద్ధిలో బీజేపీ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తామని బీజేపీ పార్టీలో చేరిన దేవేందర్, రాకేష్, కృష్ణ, దేవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షులు పాగే రంజిత్ ,రాజయ్య,దుర్గం తిరుపతి, జిల్లెల్ల శ్రీశైలం యాదవ్,నరేష్, అరుణ్, పంగ రాజేష్, తిరుపతి రెడ్డి, డా.రఫీ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

శనివారం, తెలంగాణ
14 జూన్ 2025
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

### బస్సు చార్జీల పెంపు నిర్ణయాన్ని

# వెనక్కి తీసుకోవాలి.

**-ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ కావాలి శివ.**



**చేవెళ్ల జూన్ 13 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం బస్సు చార్జీల పెంపుని వెనక్కి తీసుకోవాలని శంషాబాద్ విభాగ్ ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ కావలి శివ అన్నారు. బుధవారం నినాదం పాత్రికేయునితో మాట్లాడుతూ,బస్ చార్జీల పెంపుతో సమస్య ప్రజలపై విద్యార్థులపై భారం పెరుగుతుంది అన్నారు బస్ చార్జీల పెంపుతో పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు తెలిపారు... ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలో భాగంగా విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం ఇంటర్ 25000 డిగ్రీ విద్యార్థులకు 50000 పీజీ కంప్లీట్ చేసిన విద్యార్థులకు 1,50,000 విద్యార్థులకు స్కూటీలు అందజేస్తామని హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ బస్సు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ రెడ్డి సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని మండిపడ్డారు వెంటనే ప్రభుత్వం పెంచిన బస్సు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు ఏబీవీపీ విద్యార్థి సంఘం శంషాబాద్ ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ కావలి శివ భీమ వ్యక్తం చేశారు ..

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



మహాముత్తారం, జూన్ 13(నినాదం):జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. మహాముత్తారం మండలం నర్సింగ పూర్ గ్రామంలో కరెడ్ల సాంబయ్య, కోనంపేట గ్రామంలో మడప సారక్క, మహాముత్తారం గ్రామంలో మాజీ సర్పంచ్ గావిడి సమ్మయ్య, కట్ల పోచయ్యలు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి మందాల రాజిరెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు మార్క రాము గౌడ్, కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, రైతుబంధు జిల్లా సభ్యుడు జాటోత్ రూపానాయక్, కోర్లకుంట మాజీ సర్పంచ్ ముక్కెర నవీన్ గౌడ్, మండల అధికార ప్రతినిధి బోడ బాలాజీ, ప్రశాంత్ రెడ్డి,పంగ సంపత్, సాలార్ బేగ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 14న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం

**ఆసిఫాబాద్ ,జూన్ 13, (నినాదం న్యూస్):** జిల్లాలోని కోర్టు భవన సముదాయంలో ఈ నెల 14వ తేదీన 2వ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ కోర్టుల పరిధిలో గల కుటుంబ, సివిల్, ఇతర అన్ని రకాల కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటు కోసం

## స్వచ్ఛంద సంస్థల నుండి ప్రతిపాదనల స్వీకరణ

**జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్**

**ఆసిఫాబాద్ ,జూన్ 13 నినాదం న్యూస్ :** జాతీయ కార్యచరణ ప్రణాళికా పథకం క్రింద మాదకద్రవ్యాల నిర్వహణ నిర్మూలించడం కొరకు జిల్లాలో డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం కొరకు అర్హత, అనుభవం కలిగిన స్వచ్ఛంద సంస్థల నుండి ప్రతిపాదనలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల స్వచ్ఛంద సంస్థలు ఈ-అనుదన్ https://grants-maje.gov.in/ngo-login పోర్టల్‌లో ఈ నెల 30వ తేదీలోగా నమోదు చేసుకోవాలని, పోర్టల్ లో నమోదు తర్వాత దరఖాస్తును జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో ఎ సెక్షన్ లో సమర్పించాలని తెలిపారు.

## కార్మికులకు త్రాగునీటి కష్టాలు




**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 13 (నినాదం న్యూస్):** శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి 1 గనిలో గత రెండు నెలలుగా కార్మికులకు అండర్ గ్రౌండ్ లో తాగునీరు కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని ఏఐటీ యూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోత్కూరి కొమురయ్య పేర్కొన్నారు. శుక్రవారం గని మేనేజర్ కి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గనిలో కార్మికులకు కనీస అవసరాలు తీర్చడంలో యాజమా న్యం పూర్తిగా విఫలమైందని గనిలో కనీసం తాగడానికి మంచినీరు సరఫరా చేయడం లేదన్నారు. డిస్టిక్లలో వెంటిలేషన్ అందక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని , డిస్టిక్లలో ట్రాక్ లైన్స్ సరిగ్గా లేవని, ట్రాక్ లైన్స్ దగ్గరగా ఉండడం వల్ల ఉత్పత్తి ఎక్కువ సాధించడానికి వీలవుతుందని ఎన్నిసార్లు యాజమాన్యానికి దిష్టికి తీసుకపోయిన కనీసం పట్టించుకున్న వారే కరువయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం చర్చల ప్రతినిధి చంద్రమోహన్,పిట్ సెక్రటరీలు దాడి రాజయ్య, మోతే లచ్చన్న, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ పరశురాం, వైస్ ప్రెసిడెంట్ అనంతరెడ్డి, షిఫ్ట్ సెక్రటరీ వంశీ, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ శివకుమార్, సేఫ్టీ కమిటీ, మైన్ కమిటీ, టెంపుల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సరఫరా అంతరాయం ...

**సుల్తానాబాద్, జూన్ 13(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలో విద్యుత్ సరఫ రాలో అంతరాయానికి వినియోగదారులు సహక రించాలని టి జి ఎన్ పి డి సి ఎల్ సుల్తానాబాద్ ఏ ఈ కిషోర్ కోరారు.శనివారం ఉదయం 9 :30 గంటల నుండి మధ్యాహ్నం 11:30 గంటల వరకు విద్యుత్ సబ్ స్టేషన్ ల మరమ్మత్తుల దృశ్య విద్యు త్ అంతరాయం కలుగుతుందని సుల్తానాబాద్ పట్టణంతోపాటు నారాయణపూర్, ప్రజలు సహక రించాలని విజ్ఞప్తి చేశారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తా



**మల్లాపూర్, జూన్ 13 (నినాదం న్యూస్) :** అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తా పడిన ఘటన మల్లాపూర్ మండల శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ అతివేగం వలన బోల్తా పడిందని స్థానికులు తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని. అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరిగితే గాని పట్టించుకోర అంటూ ప్రశ్నిస్తున్నారు.

## బాక్సింగ్ విజేతలకు అభినందన: కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 13(నినాదం న్యూస్):** ఈ నెల 4 నుండి 7వ తేదీ వరకు గోవాలో జరిగిన జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలలో జిల్లా ఖేలో ఇండియా బాక్సింగ్ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శు క్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా యువజన క్రీడా సేవాల శాఖ అధికారి జి.హనుమంత్రెడ్డి, బాక్సింగ్ శిక్షకులు సిహెచ్. రాజేష్ లతో



కలిసి క్రీడాకారు లను అభినందిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ గోవాలో జరిగిన జాతీయ స్థాయి బాక్సింగ్ జూనియర్ విభాగం పోటీలలో 48 నుండి 50 కిలోల విభాగంలో ఎండి. ఉబైద్ఖాన్, 50 నుండి 52 కిలోల విభాగంలో క్రితి అగర్వాల్ లు వెండి పతకాలు సాధించారని తెలిపారు. ముున్ముందు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. ఈ సందర్భం గా పతకాల సాధనలో విశేష కృషి బాక్సింగ్ శిక్షకుడు సిహెచ్. రాజేష్ను అభినందించారు.

# ఎన్నికల హామీలు నెరవేర్చాలి

**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 13(నినాదం న్యూస్):** ఈ నెల 21,22 న సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం సిపిఐ జిల్లా 4వ మహాసభల పోస్టర్ ను ఓ కన్వెన్షన్ హాల్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాలు అలానే మిగిలిపోతున్నాయని పేర్కొన్నారు. 6 గ్యారంటీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ లు చేయూత రూ.4 వేలు, మహిళలకు మహాలక్ష్మి రూ.2500 ,రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని ఎన్నికల హామీ అమలు కాలేదని పేర్కొన్నారు. విద్యా పేదవారికి అందడం లేదన్నారు. వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలో అరకొర వసతులు ఉన్నాయని హైదరాబాద్ వరంగల్ లాంటి హాస్పిటల్ కి వెళ్లిన ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందటం లేదన్నారు. ఈనెల 21,22 న సిపిఐ జిల్లా మహాసభలో కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మరియు చాడ వెంకట రెడ్డి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. మహాసభలో పాల్గొని మహాసభ లను విజయవంతం చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,మేకల దాసు,మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు కలిందర్ అలీ ఖాన్,లింగం రవి, లు పాల్గొన్నారు.

## చదువులమ్మ ఒడి

సర్కారు బడి చదువులమ్మ ఒడి
సర్కారు బడి సకల సౌఖ్యాల బడి
ప్రతి బడి ఓ ఆశల కుటీరం
ప్రతి విద్యార్థి వెలుగుకు కారకం!!

మన ఊరు సర్కారు బడి
ఆటపాటల నాట్యాల బడి
ప్రకృతి ఒడిలో ప్రగతి వైపు బడి
సరస్వతి నిలయం సర్కారు బడి!!

విద్యా ప్రగతికి సోపానం
జ్ఞానాలయాలు సర్కారు బడి
ప్రభుత్వ బడులు ప్రగతికి సోపానాలు
పైసల లేకుండా ప్రగతి బడి!!

బడిబాట భవిష్యత్తుకు బాట
బడిబాట భావితరాలకు బాట
ప్రభుత్వ పాఠశాల ప్రగతి బాట
శత శాతం ఉత్తీర్ణత బడి
సక్సెస్ బడి సర్కారు బడి!!



**దేవులపల్లి రమేశ్**
**నంగునూర్, సిద్దిపేట**
**9963701294**

# “రక్త దానం ఆరోగ్యానికి ప్రయోజనకరం”

### రక్త దాతల దినోత్సవం

అన్ని దానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టు మిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది రక్తం. ఎ, ఒ, బి, బ్లడ్ గ్రూపులను కనుగొన్న కార్ల్ లేండ్ స్టీనర్ జ్ఞాపకార్థం ఆయన పుట్టిన రోజైన జూన్ 14న “ప్రపంచ రక్త దాతల దినోత్సవము”ను ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో జరుపు కుంటారు. రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపేందుకు, సురక్షితమైన రక్తం యొక్క ఆవశ్యకతను తెలియ జేసేందుకు, రక్తదాతల నుంచి సేకరించిన రక్తాన్ని భద్రపరచే విధానాలను మెరుగు పరచు కునేందుకు 2005లో ఈ కార్యక్రమం ప్రారంభ మయింది. ఈ సందర్భంగా రక్తం అంటే ఏమిటి.. రక్తదానం ఎలా చేయాలి.. ఎవరు రక్తదానానికి అర్హులు.. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలేమిటి అనే విషయాలను తెలుసుకుందాం..రక్త దానం చేయాలంటే చాలామంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమ ఆరోగ్యానికి ప్రమాదమని భయపడు తుంటారు. అయితే దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన రావాలి. ఎంత రక్తం బయటికి పోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతోంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్య శాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించాడు. తన పరిశోధనల్లో నాలుగు రక్త వర్గాలను కనుగొన్నాడు. అవి - A, B, AB, O అనే వర్గాలుగా విభజించాడు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్ గా వర్గీకరణ చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు.




శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించా లనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈ మూడింటిలో ఎక్కువ మందం ఉన్న పొర, ఎండుగడ్డి రంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని “ప్లాస్మా” అంటారు. దీని దిగువన, అతి తక్కువ మందంతో ఉండే తెల్లటి పొర తెల్లరక్త కణాలు. అట్టడుగున దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్త కణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం 4000 విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవు తుంటాయి.

అయితే దాతలు ఎవరైనా సరే రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరంలో రక్తం తగినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని “గ్రహీత” అని, ఇచ్చే వ్యక్తిని “దాత” అని అంటారు. %ా% గ్రూప్ రక్తం కలిగిన వారిని “విశ్వదాత” అని, %ూదీ%. గ్రూపుల రక్తం కలిగినవారిని “విశ్వ గ్రహీత” అని అంటారు.

రక్తం రంగు చూడడానికి అంతా ఒకేలా ఎర్రగా కన్పించినా కొంత మంది రక్తం కొన్ని గ్రూపుల వారికే ఉపయోగ పడుతుంది. ఎవరు ఎవరికి రక్తం దానం చేయవచ్చంటే...%ూదీ% గ్రూప్ వారు %ూదీ% గ్రూప్ కి, %ూ% గ్రూప్ వారు , %ూదీ% గ్రూపుల వారికి కి, %దీ% గ్రూప్ వారు %దీ,ూదీ% గ్రూపుల వారికి కి, %ా% గ్రూప్ వారు %ూ,దీ,ూదీ, ా% గ్రూప్‌ల వారందరికి దానం చేయొచ్చు. అదే విధంగా ఎవరు ఎవరి నుంచి రక్తం తీసుకోవచ్చంటే %ూదీ% గ్రూప్ వారు అన్ని గ్రూపుల వారి నుంచి. %దీ% గ్రూప్ వారు %దీ, ా% గ్రూపుల వారి నుంచి, %ూ% గ్రూప్ వారు %ూ, ా% గ్రూపుల వారి నుంచి, %ా% గ్రూప్ వారు %ా% గ్రూప్ నుంచి మాత్రమే రక్తాన్ని తీసుకోవాలి.

తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసు లోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు.. 45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు, రక్తపోటు, నాడీ రేటు, గుండె కొట్టుకునే స్థితి, సాధారణంగా ఉన్నవారు రక్తాన్ని దానం చేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి 3-4 నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయొచ్చు. 18 ఏళ్లు నిండిన వారు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయొచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35 నుంచి 45 రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడు రూపాల్లో విభజిస్తారు. రెడ్ సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ అనే ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు.

రక్తం అవసరమైనవారికే కాదు. దానిని దానం చేసే దాతలకూ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది.
రక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుంది. ఇది సాటిలేని సంతృప్తిని ఇస్తుంది.
రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. తరచూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుము శాతం పూర్తి నియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం క్యాన్సర్ బారిన పడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేక రకాలైన రక్త పరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమకు తాము ఆరోగ్య వంతులుగా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకునే సదుపాయం ఉంది. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొవ్వు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉండి, శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం చేస్తుంది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హాని చేస్తుంది.
కార్డియో వాస్కులర్ వ్యాధులను నివారించేందుకు రక్తదానం ఉపకరిస్తుంది. మహిళల్లో వయస్సు పెరిగిన తర్వాత రుతుస్రావం పూర్తిగా నిలిచి పోయినప్పుడు (మెనోపాజ్ సమయంలో) వారి శరీరంలో నిల్వ ఉండే ఐరన్ స్థాయిని సమతుల్యం చేసుకోవడానికి రక్తదానం చేయడం చాలా మేలు కలిగిస్తుంది.

ఏటా మన దేశంలో 4 కోట్ల యూనిట్ల రక్తం అవసరమవుతుంటే, అందుబాటులో ఉన్నది కేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే. మానవ రక్తానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు.

రక్తదానం చేయడమంటే ఓ ప్రాణాన్ని కాపాడడమే. ప్రతీ రెండు సెకన్లకు దేశంలో ఎక్కడోచోట ఒకరికి రక్తం అవసరమవుతుంది. ప్రతి రోజూ కనీసం 38,000 మంది రక్తదాతల అవసరం ఉంది. అత్యధికంగా కోరుకునే రక్తం “ఒ” గ్రూప్ దేశంలో ఏటా కొత్తగా 10 లక్షల మంది క్యాన్సర్ బాధితులుగా తేలుతున్నారు. కీమోథెరపీ చికిత్స సందర్భంగా తరచూ వారికి రక్తం అవసరం ఉంటుంది.
రక్తదాన ప్రక్రియ పావుగంటలో పూర్తవుతుంది. మన శరీరంలో 10 యూనిట్ల రక్తం ఉంటే, సుమారుగా 1 యూనిట్ రక్తాన్ని దానం చేయవచ్చు. దాని వల్ల దాత శరీరానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆరోగ్య వంతుడైన దాత ప్రతీ 56 రోజులకు ఒకసారి ఎర్ర రక్తకణాలను డొనేట్ చేయవచ్చు. ఆరోగ్యవంతుడైన దాత కనీసం 7 రోజుల విరామంతో సంవత్సరానికి 24 సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేయవచ్చు.

రక్తం కోసం ప్రతిరోజు ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. తలసేమియా లాంటి డేంజర్ వ్యాధిగ్రస్తులకైతే ప్రతి 15 రోజుల కోసారి బ్లడ్ ఎక్కించక పోతే బతకడం కష్టం. కనుక ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి, సాటి మనుషులను బతికించుకుందాం.

**రామ కిష్టయ్య సంగనభట్ల...**
**9440595494**

# యువభారతంలో రక్త దాతల కొరత ఉండడం సోచనీయం !

### (14 జూన్ : ప్రపంచ రక్త దాతల దినోత్సవం” సందర్భంగా)

కృత్రిమంగా ప్రయోగశాలలో యతయారు చేయలేని అమూల్య జీవన పదార్థం రక్తం. రక్తానికి ప్రత్యామ్నాయం లేదు. రక్త విధులకు సత్సమానం లేదు. అనుక్షణం జీవ కణజాలానికి అవసరమైన ఆక్సిజన్‌ను ఒసరఫరా చేస్తూ, వ్యర్థ పదార్థాలను విసర్జించే అమూల్య విధులను నిర్వహిస్తున్న రక్తం జీవితాలకే ఆధారం అవుతున్నది. ఒక వ్యక్తి ప్రమాదాలు, తీవ్ర వ్యాధులు, ప్రసవాలు, రక్తహీనత కలిగిన వ్యక్తులు, ఎముకల మజ్జ లోపాలు, శస్త్రచికిత్సలు, ఇతర అత్యవసర సందర్భాల్లో రక్తం అందించాల్సి వచ్చినపుడు ఏమీ ఆశించకుండా స్వచ్ఛందం రక్త దాతలు దేవుళ్ల రూపంలో కలిపిస్తారు. రక్తం దానం చేయడంతో ప్రాణాలు నిలబడతాయి, కుటుంబాలు నిలుస్తాయి. సమయానికి రోగికి సురక్షిత రక్త దాత భగవంతుడి ప్రతిరూపంగా దొరకడం ఓ అదృష్టం. రక్తం దొరక్క ప్రాణం పోవడం పౌర సమాజానికి అవమానకరం, ఆక్షేపణీయం. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల రోగులు రక్త దాతల అమూల్య సేవలతో ప్రాణాలను నిలుపుకుంటున్నారు.

ఐక్యతతో రక్తదానం - ప్రాణదాన నినాదం :

ప్రాణ దాతలుగా విశేష కృషి చేస్తున్న స్వచ్ఛంద రక్త దాతలకు కృతజ్ఞతలు సమర్పించడం, నూతన రక్త దాతలను ప్రోత్సహించడం, రక్తదానం పట్ల అవగాహన కల్పించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రతి ఏట 14 జూన్ రోజున ఐరాస - ప్రపంచ ఆరోగ్య సంస్థ - రెడ్ క్రాస్ సొసైటీల సమైక్య చొరవతో 2004 నుంచి ప్రపంచవ్యాప్తంగా “ప్రపంచ రక్త దాతల దినోత్సవం (వరల్డ్ బ్లడ్ డోనార్స్ డే)” నిర్వహించడం జరుగుతోంది. రక్త గ్రూపులు ఏ, బీ, ఓ అను వర్గాలుగా ఉంటాయని కనుగొన్న నోబెల్ పురస్కార గ్రహీత “కార్ల్ ల్యాండ్‌స్టేయినర్” పుట్టిన రోజు 14 జూన్ రోజున ఈ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ రక్త దాతల దినం ఇతివృత్తంగా “రక్త దానం, ఆశలు నిలుపుదాం : ఐక్యతతో ప్రాణ దానం చేద్దాం” అనబడే అంశాణి తీసుకున్నారు. ప్రపంచ రక్తదాతల దినం వేదికగా రక్త దాన శిబిరాల నిర్వహణ, రక్త దాతల నిస్వార్థ సేవలను గుర్తించడం, విద్యాలయాల్లో సెమినార్లు లేదా కార్యశాలలు, అవగాహన ర్యాలీలు, సెలబ్రిటీలతో ప్రచారాలు, వీధి నాటికలు, ఫ్లాష్ మాబ్స్, సామాజిక మాధ్యమ ప్రచారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వాలు/ఏన్‌జీఓలు/పౌర సమాజం/అంతర్జాతీయ సంస్థల సమన్వయం లాంటి అంశాలను నిర్వహించాలి లేదా అవగాహన పరచాలి.

ఎవరు, ఎప్పుడు రక్త దానం చేయవచ్చు :

రక్తం, ప్లేట్‌లెట్స్ లాంటి ఇతర రక్త ఉత్పత్తుల దాతల కొరత భారత్‌ను పట్టి పీడిస్తున్నది. యువ జనాభా అధికంగా ఉన్న దేశంలో రక్త కొరత ఏర్పడడం సోచనీయం. 18 నుంచి 65 ఏండ్ల వయస్సు ఉన్న ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు ఎప్పుడైనా రక్తదానం చేయవచ్చు. ప్రతి 3 నెలలకు ఒకసారి పురుషులు, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి మహిళలు రక్తదానం చేయవచ్చు. రక్తదాత శరీర బరువు 45 కెజీలకు మించి ఉండాలి. రక్తంలో కనీస హిమోగ్లోబిన్ 12.5 గ్రా/డిఎల్ ఉండాలి. రక్తదానం వల్ల దాతకు పలు ప్రయోజనాలు కలుగుతాయి. దాత శరీరంలో రక్త రాళ్లు (బ్లడ్ స్టోన్స్) ఏర్పడకుండా అడ్డుకోవడం, దాత ఆరోగ్యానికి ఊతం లభించడం, దాత మానసిక సంతృప్తి పెరగడం, ప్రాణ దానం చేశాననే భావనతో సంతృప్తి లభించడం, గుండె ఆరోగ్యం మెరుగుపడడం, నూతన రక్త కణాలు ఉత్పత్తి కావడం లాంటి ప్రయోజనాలు రక్త దాతలకు కలుగుతాయి.

యువభారతంలో రక్త దాతల కొరత :

ప్రపంచవ్యాప్తంగా సాలీనా దాదాపు 120 మిలియన్ల రక్తదానాలు, భారత్‌లో 11.45 మిలియన్ల రక్త దానాలు జరుగుతున్నాయని తెలుస్తున్నది. భారత్‌లో 13 మిలియన్ల రక్త దానాల అవసరం ఉంది. అనగా, మన భారత్‌లో 12 లక్షల యూనిట్ల రక్త కొరత ఉన్నది. ప్రపంవ్యాప్తంగా 170 దేశాల్లో 12,700 బ్లడ్ బ్యాంకులు పని చేస్తున్నాయి. సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతి 1000 మందిలో 33 రక్తదానం చేస్తుండగా, భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నలుగురు మాత్రమే రక్త దానానికి ముందుకు వస్తున్నారు. ప్రభుత్వాలు, బ్లడ్ బ్యాంకులు, ఆసుపత్రులు, స్వచ్ఛంద సేవకులు, ఉన్నత విద్యా సంస్థలు కలిసి ప్రపంచ రక్త దాతల దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ అవగాహన కల్పించాలి. ఢిల్లీ లాంటి నగరాల్లో అవసరం కన్న అధికంగా రక్త దాతలు, బీహార్ లాంటి రాష్ట్రాల్లో రక్తదాతల తీవ్ర కొరత కనిపిస్తున్నాయి. రక్త దానంతో పాటు అవయవ దానాలు, పార్థివ గేహ దానాలను కూడా ప్రోత్సహించాలి, కొన ఊపిరితో ఉన్న అభాగ్యుల శ్వాసను నిలపాలి.

ప్రతి యువకుడు సాలీనా కనీసం 2 లేదా 3 సార్లు రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో రోగులకు రక్తం అవసరం అయినపుడు సంబంధిత రక్త గ్రూపు కలిగిన దాతలు ముందుకు రావాలి, మరో ప్రాణం నిలపడానికి వచ్చిన అద్భుత అవకాశాన్ని తీసుకోవాలి. రక్త కొరతతో ప్రాణాలు పోకుండా యువ దాతలు నడుం బిగించాలి. అభాగ్యుల ప్రాణాలు నిలుపడానికి డబ్బు మాత్రమే అవసరం కాదని, నిరుపేద యువకుడు కూడా రక్త దానం చేసిన మరొకరి ప్రాణం నిలుపవచ్చని తెలుసుకోవాలి. అత్యధిక యువత ఉన్న భారతంలో రుధిర కొరత వేధించడం అవమానకరం అని భావిద్దాం, స్వచ్ఛంద రక్తదాతలుగా మారుదాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**